# మరోసారి అవకాశమివ్వండి



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్



ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఎల్ రమణ

- ఎమ్మెల్యే సంజయ్ కుమార్
- పట్టణంలో 46వ వార్డులో ప్రచారం

జగిత్యాల కలెక్టరేట్, అక్టోబర్ 27: పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశమిస్తే అద్భుతంగా తీర్చిదిద్దుతానని జగిత్యాల ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 46వ వార్డులో శుక్రవారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఆర్‌ఎస్ పాలనలో తొమ్మిదేండ్లలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత, మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకారంతో జగిత్యాల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, పట్టణంలో దాదాపుగా అన్ని రోడ్లను అభివృద్ధి చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేశామని చెప్పారు. మూతపడ్డ రైతు బజార్‌ను ఆధునీకరించి అందుబాటులోకి తెచ్చామని వివరించారు. టవర్, వెజ్, నాన్‌వెజ్ మార్కెట్లను అభివృద్ధి చేశామని, రైతు బజార్‌తోపాటు అంగడి గద్దెలు, బీట్ బజార్లో సైతం కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. బీట్‌బజార్‌లో అత్యాధునిక హంగులతో సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను ఏర్పాటు చేశామని, వెయ్యి కోట్లతో కలెక్టరేట్, రూ. 500 కోట్లతో మెడికల్ కళాశాల, రూ.300 కోట్లతో డబుల్ బెడ్రూం ఇండ్లు, వెయ్యి కోట్లతో జగిత్యాల పట్టణాన్ని అభివృద్ధి చేశామని వివరించారు. దేశంలో జగిత్యాల తరహాలో ఒకే చోట 3900 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం జరుగలేదని, ఇది మనకెంతో గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా 44, 46 వార్డులకు చెందిన పలువురు పార్టీలో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు శివకేసరి బాబు, శ్రీకాంత్, పిట్ట ధర్మరాజు, గంగసాగర్, నాయకులు గట్టు సతీశ్, ఆనందరావు, జీఆర్ దేశాయి, చకినం కిషన్, బట్టు ప్రవీణ్, ఒల్లెం మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

### ముఖ్య కార్యకర్తలతో సమావేశం

జగిత్యాల అర్బన్, రూరల్ మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ మంత్రి రాజేశంగౌడ్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని, ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.

## జిల్లా స్థాయి ఎంపిక పోటీలు ప్రారంభం

జగిత్యాల, అక్టోబ్ 27: జిల్లా కేంద్రంలోని టౌన్‌హాల్‌లో జిల్లా స్థాయి పాఠశాలల అండర్-14, అండర్-17 బాలబాలికల కరాటే ఎంపిక పోటీలను శుక్రవారం నిర్వహించినట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బీ లక్ష్మీరాంనాయక్ తెలిపారు. ఇందులో బాలురు 65 మంది, బాలికలు 35 మంది పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఎంపికైన వారు ఈనెల 29వ తేదిన గోదావరిఖనిలో జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి పాఠశాలల కరాటే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పెటా అధ్యక్షుడు పీ విశ్వప్రసాద్, పెటా కార్యదర్శి అశోక్, కరాటే ఇన్‌స్ట్రక్టర్ శ్రీనివాస్, పీడీలు, పీఈటీలు, శ్రీనివాస్, కృష్ణప్రసాద్, రవి, అజయ్, సాగర్, భాస్కర్, వెంకటలక్ష్మి, జమున పాల్గొన్నారు.

### 28న జిల్లా స్థాయి పాఠశాలల పోటీలు

ఈనెల 28వ తేదిన జిల్లా స్థాయి అండర్-14, అండర్-17 బాల బాలికలకు సంబంధించిన చెస్, క్యారమ్స్, త్రోబాల్, ఫుట్‌బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి లక్ష్మీరాంనాయక్ తెలిపారు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు ఎలిజిబిలిటీ ఫారంతో పాటు ఆధార్, స్టడీ సర్టిఫికెట్లతో పాటు గత సంవత్సరం మెమో జిరాక్స్ కాపీలతో ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద మినీస్టేడియంలో రిపోర్టు చేయాలన్నారు.

## ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి

సారంగాపూర్, అక్టోబర్ 27: సాధారణ ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని తహసీల్దార్ తఫాజుల్లా హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కార్యాలయ ఆవరణలో సాధారణ ఎన్నికల విధులపై మండలంలోని ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, మధ్యాహ్న భోజన కార్మికులతో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా వారివారి బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీడీవో రాజేందర్, మండల విద్యాధికారి భీమయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వినోద్‌కుమార్, చల్మెడ ప్రచారం

కథలాపూర్, అక్టోబర్ 27: తాండ్ర్యాల, అంబారిపేట, తుర్తి, పోసానిపేట, ఇప్పపెల్లి, పోతారం, కలికోట గ్రామాల్లో శనివారం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బోయినపల్లి వినోద్‌కుమార్, వేములవాడ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగాప్రసాద్ తెలిపారు. కథలాపూర్ మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి

- జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు
- చల్మెడకు మద్దతుగా పలు గ్రామాల్లో ప్రచారం

మేడిపల్లి, అక్టోబర్ 27: కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు అన్నారు. మేడిపల్లి మండల కేంద్రంలో శుక్రవారం వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు మద్దతుగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేశారు. అలాగే భీమారం మండలం ఒడ్యాడు, పసునూర్, మోత్కురావుపేట గ్రామాల్లో చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, సర్పంచులు బుడుత జయశ్రీ, శ్రీనివాస్, ఎంపీటీసీ మకిలి దాస్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఉదగిరి రమ్య, ఆదిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతు గణేశ్, నాయకులు నెల్లుట్ల ప్రభాకర్, అంకం విజయసాగర్, రావు శ్రీనివాస్‌రావు, కరుణాకర్, దేశవేని కృష్ణ, మహేశ్, సోమ నరేశ్, బైర అంజయ్య, రాజేందర్, రాజేశ్, తిరుపతిగౌడ్, గణేశ్, ప్రమోద్, మహేందర్, లక్ష్మణ్, గంగరాజం, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న జడ్పీ ఉపాధ్యక్షుడు హరిచరణ్‌రావు



అల్పాహారం చేస్తున్న విద్యార్థులు

## రామారావుపల్లెలో అల్పాహారం ప్రారంభం

రాయికల్, అక్టోబర్ 27: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని శుక్రవారం రాయికల్ మండలంలోని రామారావుపల్లె ప్రాథమిక పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయం విద్యార్థులకు మెనూ ప్రకారం ఇడ్లీ, చట్నీ విద్యార్థులకు పెట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ బోడకుంటి లావణ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడకుండ్ల అభయ్‌రాజ్, ఉపాధ్యాయులు వేముల సుధాకర్, సర్పంచ్ నల్లపు తిరుమల్, పంచాయతీ కార్యదర్శి వనిత, తల్లిదండ్రులు అంజయ్య, సరిత, రాజేందర్, నవ్య, లక్ష్మి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


కోరుట్ల రూరల్, అక్టోబర్ 27: పట్టణంలోని బాలాజీ రోడ్‌లో రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు శుక్రవారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. అల్లమయ్య గుట్ట ప్రాంతానికి చెందిన బాబు(16) అనే యువకుడు ఓ స్వీట్ హౌస్‌లో పనిచేస్తున్నాడు. పని ముగించుకొని ఇంటికి తన సైకిల్‌పై తిరిగి వెళ్తున్న క్రమంలో వెనక నుంచి డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది. దీంతో బాబు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి తండ్రి దిల్‌దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కిరణ్‌కుమార్ తెలిపారు.

## రూ.60 వేల నగదు పట్టివేత

రాయికల్, అక్టోబర్ 27: పట్టణంలో శివాజీ విగ్రహం వద్ద శుక్రవారం సాయంత్రం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి వద్ద ఎలాంటి రసీదులు లేకుండా ఉన్న రూ.60 వేల నగదును పట్టుకున్నట్లు రాయికల్ ఎస్‌ఐ అజయ్ తెలిపారు. స్వాధీనం చేసుకున్న నగదులను జప్తు చేసి జగిత్యాల గ్రీవెన్స్ సెల్‌కు అప్పగించిపట్లు ఆయన తెలిపారు.

# మా తొలి ఓటు కారు గుర్తుకే

- బీఆర్‌ఎస్‌కు అండగా యువకులు
- చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం
- పార్టీలో చేరిన 100 మంది



చల్మెడ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న చింతకుంట గ్రామ యువకులు, పాల్గొన్న బాపురెడ్డి, జడ్పీటీసీ

కథలాపూర్, అక్టోబర్ 27: బీఆర్‌ఎస్‌కు అండగా ఉంటాం...మా తొలి ఓటు కారు గుర్తుకు వేసి చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కథలాపూర్ మండలంలోని చింతకుంట, తక్కళ్లపెల్లి గ్రామాలకు చెందిన యువకులు ప్రతిజ్ఞ చేశారు. శుక్రవారం వేములవాడలో నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు సమక్షంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి చల్మెడ బీఆర్‌ఎస్ కండువాలు కప్పి ఆహ్వానించారు. అభివృద్ధిలో అండగా నిలిచేందుకు తోడుగా వచ్చే వారందరిని స్వాగతిస్తామని చల్మెడ అన్నారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడారు. ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణను దొంగల చేతిలో పెట్టొద్దనే ఉద్ధేశంతో బీఆర్‌ఎస్‌లో చేరినట్లు తెలిపారు. తెలంగాణ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని భావించి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా చల్మెడను, సీఎంగా కేసీఆర్‌ను ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు బొడ్డు బాలు, నాయకులు సోమ దేవేందర్‌రెడ్డి, మేడిపెల్లి సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ సీనియర్ నేత

కథలాపూర్ మండలం తక్కళ్లపెల్లి గ్రామానికి చెందిన కోట శంకర్ ముప్పై ఏండ్లుగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా కొనసాగుతున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా పనిచేస్తున్న శంకర్ శుక్రవారం వేములవాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయనకు చల్మెడ పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు.

## వాహనాల తనిఖీ

సారంగాపూర్, అక్టోబర్ 27: కోనాపూర్ శివారులోని ప్రధాన రహదారి వద్ద ఎస్ తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నుంచి పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ప్రధాన రహదారి గుండా వెళ్తున్న వాహనాలను ఆపి ధ్రువపత్రాలు పరిశీలించారు. వాహనాల్లో అక్రమంగా ఏమైనా తరలిస్తున్నారా అని తనిఖీలు చేశారు. రూ.50 వేలకు పైగా వెంట తీసుకెళ్తే వాటికి సంబంధించిన పత్రాలు, ఆధారాలు ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.